క్లుప్తంగా

కుక్కల బెడద నుంచి కాపాడండి



జనగామ: పట్టణంలోని 29వ వార్డులో కుక్కల బెడద తీవ్రమవుతందని, ప్రజలను కాపాడాలని కౌన్సిలర ముస్త్యాల దయాకర్ కోరారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ చంద్రమౌళికి వినతి పత్రం అందజేశారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు రోడ్డుపైకి రావాలంటే భయపడుతున్నారన్నారు. కుక్కలు గుంపులు గుంపులుగా రహదారులు, గల్లీల్లో సంచరిస్తూ ప్రమాదకరంగా మారాయని అన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



జనగామ రూరల్: టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని కలెక్టర్ శివలింగయ్య, విద్యాశాఖ అధికారి కె.రాము చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ నిత్యం విద్యార్థుల్లో నైతిక విలువలతో కూడిన విద్యా అందించడానికి సంఘం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

పాలకుర్తి టౌన్: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శేషు, ఇందిర, శాహేసుల్తానా, శ్రీనివాస్, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో కారోబార్ మృతి



కృష్ణస్వామి (ఫైల్)

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్లకు చెందిన కారోబార్ చెరుకు కృష్ణస్వామి (65) మంగళవారం గుండెపోటుతో మృత్యువాత పడ్డాడు. గ్రామస్తులు తెలిపిన ప్రకారం.. కారోబార్ కృష్ణస్వామి ఉదయం సర్పంచ్ స్వరూపరాణితో కలిసి వాకింగ్ చేసి పంచాయతీ కార్యాలయంలోనికి వెళ్లి పనులు చేసేందుకు సిద్దమవుతున్న తరుణంలో కళ్లు తిరుగుతున్నాయని అక్కడే ఉన్న సిబ్బందికి తెలిపిన క్షణంలోనే కిందపడిపోయాడు. అప్పటికే సర్పంచ్‌కు సమాచారం అందించిన సిబ్బంది వెంటనే ఆటోలో జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స అందిస్తున్న కొద్దిసేపటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఎన్నోఏళ్లుగా గ్రామ కారోబార్‌గా సేవ చేసిన కృష్ణస్వామి మృతి పట్ల గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

వెల్దిలో జర్నలిస్టు..



యాకస్వామి (ఫైల్)

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రాసమల్ల యాకస్వామి (38) మంగళవారం గుండెపోటుతో మృతిచెందాడు. తెల్లవారు జామున యాకస్వామికి చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు గుర్తించి వెంటనే జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. యాకస్వామి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం తెలుసుకున్న పాత్రికేయులు, వివిధ పార్టీల నాయకులు వెల్ది గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. జిల్లా ఫొటో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు గోలి ప్రకాశ్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేశారు. కొన్నె సతీష్, ముప్పిడి సాంబ, కొయ్యడ రాజు, రచ్చ సంతోష్, గంద్ర నవీన్, కుర్ర మణిరాజ్, శరత్‌బాబు, ఉపేందర్, చిన్న రాము ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

చిల్పూరు: మండలంలోని జాతీయ రహదారిలోని సీతతండా సమీపాన మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. చిన్నపెండ్యాలకు చెందిన ఈర్ల రాజు ఆటోలో అదే గ్రామానికి చెందిన పేరాల కుమార్, వెంకటాద్రిపేటకు చెందిన ఒడల ఉమారాణి ఎక్కారు. ఆటో సీతతండా దాటిన తర్వాత హైదరాబాద్ నుంచి వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి వెనుక నుంచి ఢీకొంది. దీంతో ఆటో నుజ్జునుజ్జు కాగా అందులో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై వినయ్‌కుమార్ ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేయగా, గాయపడ్డ వారిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం కానిస్టేబుల్ వీరు వీరన్న తరలించారు.

అర్హులందరికీ ‘ఆరు గ్యారంటీలు’



రఘునాథపల్లి: మాట్లాడుతున్న ఎంపీపీ వరలక్ష్మి



బచ్చన్నపేట: మాట్లాడుతున్న ఏఓ వినోద్‌కుమార్



దేవరుప్పుల: మాట్లాడుతున్న విజయ్‌కుమార్‌రెడ్డి



జనగామ: 7వ వార్డులో..



జనగామ: 6వ వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



జనగామ రూరల్: దరఖాస్తులు స్వీకరిస్తున్న సంపత్‌కుమార్

రఘునాథపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు పక్కాగా అమలు చేస్తుందని ఎంపీపీ మేకల వరలక్ష్మి అన్నారు. మంగళవారం ఇబ్రహీంపూర్ ప్రజాపాలన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే 2 పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని, మిగతా పథకాలను 100 రోజుల్లో అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. పార్టీలకతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని, అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, ఎంపీడీఓ హసీం, సర్పంచ్ దొరగొల్ల ఐలమ్మ, ఎంపీటీసీ శాగ నాగరాజు, కోఆప్షన్ సభ్యుడు ఎండీ షబ్బీర్, ఉప సర్పంచ్ నూనె ఉపేంద్ర, పంచాయతీ కార్యదర్శులు నర్సింహ, దొరగొల్ల యాదగిరి, చింత నరేష్, గిరబోయిన సతీష్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

జనగామ: పట్టణంలోని 6, 27, 7, 22 వార్డుల్లో మంగళవారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. 1,498 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్లు మల్లవరపు అరవింద్‌రెడ్డి, మహంకాళి హరిశ్చంద్రగుప్త, బాల్దె కమలమ్మ, వంగాల కళ్యాణి మల్లారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మసిఉర్ రెహమాన్, నా యకులు ఎర్రమల్ల సుధాకర్, వేమెళ్ల సత్యనారాయణరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రంగరాజు ప్రవీణ్ కుమార్, ఎండి అజహరొద్దీన్, సురేష్‌రెడ్డి, మినుకూరి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం మండలంలోని కేసిరెడ్డిపల్లి, భోనకొల్లూర్, కట్కూర్, వంగ సుదర్శన్‌రెడ్డినగర్‌లలో నిర్వహించారు. ఆరు గ్యారంటీల కోసం లబ్ధిదారులు దరఖాస్తులను చేసుకున్నారు.జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, మండల స్పెషలాఫీసర్లు ఇస్మాయిల్, బాలకృష్ణ, తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీఓ రఘురామకృష్ణ, సర్పంచ్‌లు మల్లవరం దివ్య, మీస అయిలుమల్లు, మూసిని సునీత, కోనేటి స్వామి, ఎంపీటీసీ కర్ణాల వేణుగోపాల్, నాయకులు కృష్ణంరాజు, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

జనగామ రూరల్: ప్రజాపాలనలో అందరి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ప్రత్యేక అధికారి చాడేశ్వరీ టీం చైర్మన్ సంపత్‌కుమార్ అన్నారు. మండలంలోని పసరమడ్ల, చీటకోడూర్, వెంకిర్యాల, ఎర్రగొల్లపహాడ్ గ్రామాల్లో దరఖాస్తుల ప్రక్రియను ఆయన ప్రారంభించారు. సర్పంచ్ శివరాత్రి స్వప్న రాజు, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోండి

దేవరుప్పుల: ప్రజాపాలన ద్వారా పారదర్శకంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు పొందే అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి, డీఇఓ కె.రాము సూచించారు. మంగళవారం మండలంలోని ధరావత్‌తండా, ధర్మగడ్డ, దేవునిగుట్ట, దుబ్బతండాల్లో ప్రజాపాలనలో ఐదు గ్యారంటీల పథకాల దరఖాస్తుల స్వీకరణ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గేమానాయక్, గుగులోతు సునిత, బాలునాయక్, ఎంపీడీఓ ఉమామహేశ్వర్, తహసీల్దార్ హుస్సేన్, ప్రత్యేక అధికాలు కె, రాము, హుస్సేన్, ఎంపిఓ సురేష్‌కుమార్, ఎంపీటీసీ యాకు, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

ప్రజలు ఆందోళన చెందొద్దు



ప్రజలకు సూచనలు ఇస్తున్న ఆర్డీఓ రామ్మూర్తి

చిల్పూరు: ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరు గ్యారంటీల దరఖాస్తులకు ఒక్కరోజే సమయం కాదని ఈవిషయంలో ప్రజలు ఆందోళన చెందొద్దని ఆర్డీఓ వాసం రామ్మూర్తి అన్నారు. మండలంలోని దేశాయితండా, వెంకటాద్రిపేట, రాజవరం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను ఆర్డీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తహసీల్దార్ సరస్వతి, ఆర్ఐ శ్రీనివాస్, సర్పంచ్‌లు మారేపల్లి తిరుమల, కందుల రఘుపతి, సోనియా, ఎంపీటీసీలు మారేపల్లి లలితదేవి, ఎన్నకూస కుమార్, భూక్య యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు విమల, రాజు, పిట్ట బాబు, హైమావతి తదితరులు ఉన్నారు.

రాజవరంలో ఫ్లెక్సీపై వాగ్వాదం ..

రాజవరంలో ఫ్లెక్సీల విషయంలో కాంగ్రెస్ నాయకులు పంచాయతీ కార్యదర్శి హైమావతితో వాగ్వివాదానికి దిగారు. ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తుల స్వీకరణకు కౌంటర్లను ఏర్పాటు చేయగా నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఫొటోతో ఉన్న ఫ్లెక్సీని కాంగ్రెస్ నాయకులు కట్టారు. దీంతో కార్యదర్శి ఇది పార్టీ మీటింగ్ కాదని తీసివేయాలని కోరినా పట్టించుకోలేదు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు చేరుకుని ఇక్కడి బ్యానర్ తీసి వేయించకుంటే తాము పక్కనే తమ పార్టీ ఫ్లెక్సీని కడుతామని అన్నారు. దీంతో ఇరు పార్టీల మధ్య గొడవ జరిగింది. అక్కడికి చేరుకున్న సర్పంచ్ తిరుమల భర్త కృష్ణమోహన్‌రెడ్డి ఇరువురిని సముదాయించారు. అయినా వినక పోవడంతో కార్యదర్శి కౌంటర్ పక్కకు ఫ్లెక్సీని ఏర్పాటు చేయించారు. దీంతో గొడవ సద్దుమణిగింది.

చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తాం



మాట్లాడుతున్న కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: యాసంగిలో పంటలు సాగు చేస్తున్న చివరి ఆయకట్టు వరకూ సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి రిజర్వాయర్‌ను సందర్శించారు. ధ్వంసమైన నాలుగు తూములను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్–రాజవరం గ్రామాలను కలుపుకొని ఉన్న రిజర్వాయర్‌కు సంబంధించి నాలుగు తూములు దెబ్బతిని కాల్వల్లో పిచ్చిమొక్కలు పెరిగాయన్నారు. దీంతో రిజర్వాయర్ ఆయకట్టు కింద ఉన్న 4,800 ఎకరాలకు సాగునీరు అందడం లేదని తెలిపారు. ప్రస్తుతం దెబ్బతిన్న కాల్వల మరమ్మతులు, పిచ్చిమొక్కలను తొలగించి తాత్కాలిక మరమ్మతులు చేయించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, రజాక్ యాదవ్, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బూర్ల శంకర్, బెలిద వెంకన్న, మందపురం ఎల్లగౌడ్, పల్లె రవి, మెట్టెల్లి రమేష్, నీరటి ప్రబాకర్, గట్టు మనోహర్, నీల రాజు, సుధాకర్, మధుసూదన్‌రెడ్డి, జీడి రమేష్, చల్ల చందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రెవెన్యూ మంత్రిని కలిసిన ఇందిర



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఇందిర

స్టేషన్‌ఘన్‌పూర్ : రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్చం అందజేశారు. ఆమె వెంట కూతురు సింగపురం అలేఖ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



పరామర్శిస్తున్న కృష్ణమూర్తి

దేవరుప్పుల: ధర్మాపురంలో బొబ్బలి సోమలక్ష్మి మృతి చెందింది. కాగా, మంగళవారం బాధితకుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్ నాయక్, పార్టీ గ్రామ అధ్యక్షుడు సంఫీ కుమార్, సీనియర్ నాయకుడు సోమనర్సయ్య, మాసంపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకమ్మ మృతి తీరనిలోటు

జఫర్‌గఢ్: కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు కొంతం చిలుకమ్మ మృతి పార్టీకి తీరనిలోటని స్టేషన్ ఘన్‌పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నెబోయిన భిక్షపతి అన్నారు. మంగళవారం జఫర్‌గఢ్ మండలంలోని తమ్మడపల్లి(జి)కి చెందిన చిలుకమ్మ మృతిచెందగా ఆమె మృతదేహంపై కాంగ్రెస్‌పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. చిట్టిమల్ల కృష్ణమూర్తి, మాచర్ల మహేందర్, చంద్రయ్య, రాజహంస, కుమార్, జిమ్‌లాల్ ఉన్నారు.

అయోధ్య అక్షింతల మహా శోభాయాత్ర



దేవరుప్పుల: శోభయాత్రలో భక్తులు



నర్మెట: అక్షింతలను పంపిణీ చేస్తున్న సర్పంచ్

దేవరుప్పుల: శ్రీరామనామస్మరణతో రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సౌజన్యంతో జనగామ–సూర్యాపేట రహదారిలో రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు అయోధ్య అక్షింతల ఇరుముడులతో శోభాయాత్ర నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్‌స్టేజీ సమీపాన గల హనుమాన్ ఆలయంలో అయోధ్యలోని భవ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠ పురస్కరించుకొని జరిగిన శ్రీరామపూజిత అక్షింతలతో పూజారి పెద్దాపురం వెంకటేశ్వరశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్, అయ్యప్ప భక్తులచే ఇరుముడిల మాదిరి నెత్తిన బూని శోభాయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు లేగ రాంమోహన్‌రెడ్డి మాట్లాడారు.తీర్థక్షేత్ర ట్రస్ట్ జిల్లా సంయోజక సభ్యుడు మాచాల రవీందర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బరాజశేఖర్, మండల అధ్యక్షుడు బాగాల నవీన్‌రెడ్డి, పలు పార్టీల నాయకులు తోటకూరి పాండు కృష్ణ, ఏల సోమసుందర్, గంగరాజు. పులిగిల్ల ఎల్లయ్య, కాసాని సత్తయ్య, బుక్కా రామయ్య, బెలిదే నర్సయ్య, పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అక్షింతల పంపిణీ

నర్మెట: అయోధ్య రామందిరం నుంచి గ్రామాలకు వచ్చిన పసుపు, కుంకుమ అక్షింతలను మండలంలోని ఇప్పలగడ్డలో భక్తిశ్రద్ధలతో ఇంటింటా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ననిరేటి సుధాకర్, బీజేపీ మండల అధ్యక్షుడు ధరావత్ రాజు, ఉప సర్పంచ్ దశరథ్, నాయకులు వినోద్, మల్లేష్, కరుణాకర్, నర్సింహులు, గోవర్ధన్‌పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలకు ప్రత్యేక పూజలు

కొడకండ్ల: మండలకేంద్రంలోని రామాలయంలో మంగళవారం ఆలయానికి వచ్చిన అయోధ్య అక్షింతలకు అయోధ్య క్షేత్ర తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభాయాత్రను నిర్వహించి ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు. సర్పంచ్ మధుసూదన్, ఎంపీటీసీ యాకయ్య, చంద్రయ్యపాల్గొన్నారు.

చిల్పూరు: మండల కేంద్రంలో అయోధ్య అక్షింతలతో భక్తులు మంగళవారం శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. అనంతరం అక్షింతలకు అర్చకులు రవీందర్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ రాజ్‌కుమార్, బాలరాజు, రమేష్, క్రాంతి ఉన్నారు.



కొడకండ్ల: అయోధ్య అక్షింతలతో భక్తులు



చిల్పూరు: శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

విద్యలో పురోగతికి పాటుపడాలి



ప్రార్థనలో జిల్లా ఉన్నతి బృందం

దేవరుప్పుల: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యున్నతికి దోహదపడే ఉన్నతి విద్య పురోగతికి ఉపాధ్యాయులు పాటుపడాలి మండల నోడల్ అధికారి సిహెచ్ ఉపేందర్ సూచించారు. మంగళవారం మండలంలోని చిన్నమడూరు హైస్కూల్‌లో పాఠశాల ప్రార్థన సమయానికి ఉన్నతి బృందం ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించింది. అనంతరం ఉపాధ్యాయుల బోధన తీరు, రికార్డుల నమోదు వంటి కీలక అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఉన్నతి విద్య అమలు తీరుపై ఆరా తీశారు. పరిశీలనలో ఉన్నతి బృంద సభ్యులు పి రామ్మూర్తి, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



పర్శరాములును సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

జనగామ రూరల్: లయన్స్ క్లబ్ 320ఎఫ్ పూర్వ అధ్యక్షుడు కన్నా పర్శరాములు పుట్టిన రోజు, ఆబాద్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మనువడు చంద్రసేన్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని మాతాశిశు సంరక్షణ కేంద్రం వద్ద మంగళవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆబాద్ అధ్యక్షుడు భాష్యం రఘు ఆధ్వర్యంలో పర్శరాములును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, నాగబండి రవీందర్, చంద్రశేఖర్, శ్రీశైలం, ప్రవీన్, సురేష్, అక్షయ్, మధు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల గేట్ చోరీకి యత్నం



పక్కన పడి ఉన్న గేటు

చిల్పూరు: ఫత్తేపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఇనుప గేట్‌ను గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి చోరీకి యత్నించి పక్కనే పడేసి వెళ్లారు. పాఠశాల హెచ్‌ఎం సరోజన అందించిన వివరాల ప్రకారం.. రోజుమాదిరిగా పాఠశాల సమయం ముగిశాక గేట్‌కు తాళం వేయించారు. మంగళవారం ఉదయం వచ్చేసరికి ఒకపక్క గేట్ లేక పోవడంతో వెంటనే సర్పంచ్ రూప్లానాయక్‌కు సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకున్నాడు. ఇటీవల మన ఊరు..మన బడిలో భాగంగా కొత్త గేట్‌ను ఏర్పాటు చేశారని దీన్ని ఎత్తుకెళ్లేందుకే తాళం పగుల గొట్టి ఒకదాన్ని ఊడగొట్టారని, తీసుకెళ్లేందుకు సాధ్యం కాకపోవడంతో పక్కన పడేశారని సర్పంచ్ తెలిపారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయన్నుట్లు తెలిపారు.

కొమ్మూరి జన్మదిన వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే పలుచోట్ల అన్నదానం, పండ్లు పంపిణీ చేపట్టారు. కాగా, పట్టణంలోని ధర్మకంచలో ప్రతాప్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని మాజీ కౌన్సిలర్, పార్టీ సీనియర్ నాయకుడు మేడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా కొమ్మూరి ప్రారంభించారు.



జనగామ: జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న కొమ్మూరి



రక్తదానం చేస్తున్న శ్రీనివాస్

రేపు కొడకండ్లలో అయ్యప్ప మహా పడిపూజ

కొడకండ్ల: మండలకేంద్రంలోని బొడ్రాయి వద్ద రేపు గురువారం రాత్రి 7.30 గంటలకు అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి ఒక ప్రకటనలో తెలిపింది. వెంకటేశ్వర శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించే మహా పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొనాలని అయ్యప్ప సేవా సమితి కోరింది.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



జనగామ: పట్టణానికి చెందిన నాగాచారికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన నీలిమా ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించినందులకు ఆయన పల్లాకు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన నాగాచారి చేసే వడ్రంగి పనిలో ప్రమాదవశాత్తు చేయి విరుగడంతో నీలిమా ఆస్పత్రిలో చేరగా వైద్యులు విజయవంతంగా ఆపరేషన్ చేశారన్నారు. పెద్ద మనస్సుతో సహకరించిన పల్లాకు తమ కుటుంబం రుణపడి ఉంటుందని తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

పాలకుర్తి టౌన్: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిని కాంగ్రెస్ మండల నాయకులు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి గంగు కృష్ణమూర్తి, మాజీ వార్డు సభ్యుడు బొమ్మిశెట్టి ఎల్లయ్య, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి సలీంలు ఉన్నారు.